

T/TG/2025/1001/6866/1155

తెలుగు కే న్యూస్

తెలంగాణ | డిజిటల్ తెలుగు దినపత్రిక | ఆంధ్రప్రదేశ్

సంపుటి:00 సంచిక:00 శుక్రవారం 06-11-2026 పేజీలు:04 వెల:02

తుపాకీ కంటే పెన్నే శక్తివంతమైన ఆయుధం.. విద్యతోనే సమాజంలో మార్పు

దండారి ధర్బార్‌లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పిలుపు

కాసిపేట: తెలుగు కే న్యూస్ తుపాకీ కంటే పెన్నే శక్తివంతమైన ఆయుధమని, విద్యతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలంలోని దేవాపూర్ సల్పుల వాగు ప్రాంతంలో గిరిజన ఆదివాసీల సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించిన దండారి ధర్బార్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివాసీ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, దేవాపూర్ ఆదానీ సిమెంట్ కంపెనీ యూనియన్ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. గతంలో ఆదివాసీ బిడ్డలు తమ హక్కుల సాధన కోసం తుపాకీని నమ్మి పోరాటాలు చేసిన సందర్భాలను మనమంతా చూశామని గుర్తుచేశారు. అయితే నేటి పరిస్థితుల్లో తుపాకీ కంటే పెన్ను ఎంతో శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. హింసతో కాకుండా విద్యతోనే సమాజంలో నిజమైన మార్పు తీసుకురావచ్చని, ఆదివాసీ యువత పోరాట బాట నుంచి ప్రగతి బాట వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.తుపాకీ పట్టే చేతుల్లో పెన్ను ఉండాలని, చదువే నిజమైన ఆయుధమని, విద్య ఉజ్వల భవిష్యత్తుకు పునాది అని అన్నారు. ఆదివాసీ యువత ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. భగవంతుడు, ఆదివాసీ దేవతలు ప్రతి కుటుంబాన్ని సుఖసంతోషాలతో చల్లగా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం ఆదివాసీ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఐకమత్యంతో ఉండాలని దేవతలను ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి పెంద్రం హనుమంతు అధ్యక్షత వహించారు.ఈ వేడుకల్లో బీఆర్ఎస్ కాసిపేట మండల



అధ్యక్షుడు బి.వి. రమణారెడ్డి, లంక లక్ష్మణ్, జాడి రాంచందర్, రామటెంకి వాసుదేవ్, అటుకపురం రమేష్, డీసీసీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ వేముల కృష్ణ, సిద్ధం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు..

480 మందికే ఛాన్స్!



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర మంత్రివర్గ (కేబినెట్) సమావేశం జరుగనుంది. ఈ భేటీలో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశం ఉంది.వివిధ జిల్లాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణంహైదరాబాద్ తరహాలోనే నిజామాబాద్, నల్గొండ, వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో కూడా అల్పాదాయ కుటుంబాల కోసం 'ఇందిరమ్మ టవర్లు' నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది.హౌసింగ్ బోర్డుకు చెందిన ఖాళీ స్థలాల్లో జీ ప్లస్ 5 (+05) విధానంలో ఈ టవర్లను నిర్మించనున్నారు.ప్రతి నియోజకవర్గం పరిధిలో దాదాపు 480 మంది అర్హులైన లబ్ధిదారులకు వీటిని కేటాయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సమావేశంలో టవర్ల నిర్మాణానికి సంబంధించిన విధివిధానాలతో పాటు, లబ్ధిదారుల ఎంపిక అర్హతలపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

ప్రభాత్ నగర్ పార్కును కాపాడుకుంటాం

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



తెలుగు కె న్యూస్ శ్రీఎనగర్ : ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు (గురువారం) ఉదయం 5:30 గంటలకు వైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్ పార్కును ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు సందర్శించారు.ఈ సందర్భంగా పార్కులో వాకింగ్ చేస్తున్న వాకర్లతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారు మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వాకర్స్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా ప్రభాత్ నగర్ పార్కులో ప్రతిరోజూ వాకింగ్ చేస్తున్నామని, వందలాది మంది స్థానికులు ఈ పార్కును వినియోగించుకుంటున్నారని తెలిపారు. అయితే, పక్కనే నిర్మాణంలో ఉన్న టీమ్స్ హాస్పిటల్ యాజమాన్యం పార్కు వద్ద గేటు ఏర్పాటు చేయనున్నట్లు తెలియడంతో ఆందోళన వ్యక్తం చేశారు. గేటు ఏర్పాటు చేస్తే పార్కులో వాకింగ్‌కు సరిపడా స్థలం లేకుండా పోతుందని, ఇప్పటికే ప్రజల వినియోగంలో ఉన్న పార్కును రెండు భాగాలుగా విభజించడం సమంజసం కాదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు స్పందిస్తూ.. గతంలో టీమ్స్ హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు గారిని కలిసి, టీమ్స్ హాస్పిటల్ పరిధిలో పోలీస్ స్టేషన్, చిల్డ్రన్స్ పార్క్, వాటర్ ట్యాంక్, సబ్‌స్టేషన్ తదితర ప్రజా అవసరాల కోసం స్థలం కేటాయించాలని కోరినట్లు తెలిపారు. పార్కు వద్ద గేటు ఏర్పాటు చేయకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఎమ్మెల్యే గారి హామీపై వాకర్స్ హర్షం వ్యక్తం చేస్తూ సంతోషం తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, త్రివేది, పవన్, జయశ్రీ, గట్టు శీను, రమణారెడ్డి, కాలనీ అధ్యక్షులు బాల్ రెడ్డి గార్లు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి-ఎస్టిపిపి ఆధ్వర్యంలో

ఇందారం లో ఉచిత వైద్య శిబిరం

జైపూర్ నవంబర్ తేది 05.11.2026 రోజున తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధర్ రాజయ్య సింగరేణి యాజమాన్యం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఆధ్వర్యంలో జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో గల గ్రామపంచాయతీ భవనంలో ఈ రోజున ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టిపిపి జీఎం సూర్యనారాయణ రాజు ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలని సింగరేణి యాజమాన్యం సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, దీని ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని, తద్వారా ముందస్తుగా వ్యాధి నివారణ చర్యలు చేపట్టవచ్చు అని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.
డా. శ్రీజ మాట్లాడుతూ ఈ వైద్యశిబిరంలో సుమారు 67బిమంది మహిళలు, వృద్ధులు, రోగులు వైద్యపరీక్షలు చేయించుకున్నారని, వారికి తగు విధంగా మందులు పంపిణి చేశామని తెలిపారు.



కొమరవెల్లి మల్లన్నను దర్శించుకున్న పొచబోయిన జగదీష్ యాదవ్



తెలుగు కే న్యూస్ నగర్ ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ కు చెందిన బిఆర్ ఎస్ పార్టీ మాజీ డివిజన్ అధ్యక్షులు పొచబోయిన జగదీష్ యాదవ్ సిద్దిపేట జిల్లా, కొమురవెల్లి క్షేత్రంలో కుటుంబ సమేతంగా శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శించుకొని, స్వామివారి దివ్య ఆశీస్సులులి పొందడం ఎంతో ఆనందంగా, ఆధ్యాత్మికంగా సంతృప్తినిచ్చింది.అని తెలిపారు ఆ కొమురవెల్లి మల్లన్న స్వామివారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండి, అందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని తెలిపారు

ప్రజల చేతిలో సమాచార హక్కు అస్త్రం..

గ్రామస్థాయికి తీసుకెళ్తాం: పెద్దల్ల చంద్రకాంత్

జిల్లా అధ్యక్షులు



జైపూర్ నవంబర్ 5 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. జైపూర్: సమాచార హక్కు చట్టం--2005పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి చేస్తామని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పెద్దల్ల చంద్రకాంత్ (ఎం.టెక్) తెలిపారు. కమిటీని జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు నూతన నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షుడు పెద్దల్ల చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి కడారి సాయికిరణ్ ఆధ్వర్యంలో జైపూర్ మండలంతో పాటు పలు మండలాలకు నూతన బాధ్యతలు అప్పగించారు. జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జిగా కడారి భార్గవ్, చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్‌గా కామెర శంకర్, మందమర్రి మండల అధ్యక్షుడిగా కడారి హరీష్, రామారావుపేట గ్రామ అధ్యక్షుడిగా ఎంబడి రమేష్, జైపూర్ మండల అధ్యక్షుడిగా అమరగొండ శివకుమార్ స్వామి, కోటపల్లి మండల అధ్యక్షుడిగా దుర్గం సతీష్, భీమారం మండల అధ్యక్షురాలిగా తేజస్వి కూర్మ, జిల్లా యువజన కన్వీనర్‌గా భూతగడ్డ రాజేష్‌ను నియమించారు.అవినీతి నిర్మూలన, ప్రజా సమస్యల పరిష్కారం, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం కమిటీ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతిఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాచార హక్కు చట్టం ప్రాధాన్యతను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో లంబాడిపల్లి సర్పంచ్ నాగవత్ మహేష్, తెలంగాణ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు మొగురం మిరియా, వేముల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ పార్టీ పోరాటానికి విజయం...

అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీలక్ష్మి

-శ్రీనివాస రైస్ మిల్లును సీజ్ చేసిన అధికారులు!

అధికారుల సీజ్‌తోనైనా నిజాలు బయటకు రావాలి...

రైతుల ధాన్యం, ప్రభుత్వ సొమ్ముకు న్యాయం జరగాలి!



మంచిర్యాల జిల్లా నెన్నెలలోని నందులపల్లి శ్రీలక్ష్మి--శ్రీనివాస రైస్ మిల్లులో జరుగుతున్న అక్రమాలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన పోరాటం ఫలితంగా అధికారులు స్పందించి రైస్ మిల్లును సీజ్ చేయడం హర్షణీయం. బీఆర్ఎస్ పార్టీ నాయకులు లేవనెత్తిన ప్రశ్నలు, చేసిన పోరాటం వృథా కాలేదని ఈ పరిణామం మరోసారి నిరూపించింది.పలు దినపత్రికలో నవంబర్ 5న ప్రచురితమైన కథనం ప్రకారం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రైస్ మిల్లును తనిఖీ చేసి, ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యం విషయంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై నిల్వలను పరిశీలించి, పంచనామా నిర్వహించి మిల్లును సీజ్ చేశారు. ధాన్యం మిల్లింగ్ లెక్కలు, నిల్వలకు సంబంధించిన వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు.ఇక్కడ కొన్ని ప్రశ్నలకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలి.1. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యం విషయంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు ఇంతకాలం ఎందుకు పట్టించుకోలేదు 2. బీఆర్ఎస్ నాయకులు పోరాటం చేయకపోతే అధికారులు స్పందించేవారా3. మిల్లులో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలకు బాధ్యులెవరు 4. ప్రభుత్వ ధాన్యం లెక్కల్లో తేడాలు ఉంటే దానికి బాధ్యత వహించేది ఎవరు5. కేవలం మిల్లును సీజ్ చేయడంతో సరిపెడతారా? లేక పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారాబీఆర్ఎస్ పార్టీ డిమాండ్స్ ఏమిటంటే...మిల్లును సీజ్ చేయడం కేవలం ఆరంభం మాత్రమే.ఎందుకు అనగా ఒక ఎస్సీ మహిళను బినామీగా పెట్టి రైస్ మిల్లని నడిపి దాని ప్రయోజనాన్ని పొందుతున్నారు కాబట్టి. బీఆర్ఎస్ పార్టీ నాయకులుఈ కార్యక్రమంలో నెన్నెల గ్రామపార్టీ సర్పంచ్ వీణ ఇబ్రహీం గారు. తుడుం దెబ్బ అధ్యక్షుడు మానేపల్లి భీమయ్య(శ్రీను),పార్టీ గ్రామ అధ్యక్షుడు భీమరాజుల శ్రీనివాస్,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం క్రిష్ణ స్వామి, అబ్బర్ల శ్రీశైలం,ఆశన్న, తాజ్, సంతోష్, దుర్గయ్య, ప్రవీణ్, సర్వర్ పాషా, నవీన్, చోటు, తదితరులు పాల్గొన్నారు

జైపూర్ జర్నలిస్టు జేఏసీ నూతన కార్యవర్గం ఎన్నిక



జైపూర్ నవంబర్ 5 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. జైపూర్: మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన జైపూర్ జర్నలిస్టు జేఏసీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కార్యవర్గం చైర్మన్: భూమన్న వైస్ చైర్మన్లు: సోదరి దుర్గాప్రసాద్, గోదారి కరుణాకర్ కో-కన్వీనర్లు: పల్ల రాజశేఖర్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎలుకటూరి నరేష్ జనరల్ సెక్రటరీ: వేముల శ్రావణ్ కుమార్ ట్రెజరర్: గురునాథం బాలరాజు గౌడ్ సలహాదారులు: ఆవిడపు వెంకటేష్, అరిగల రవీందర్ గౌడ్, సుంకరి శ్యాం కుమార్ కో-ఆర్డినేటర్లు: మార్క శేఖర్, మోతే సాయిబాబా, మంతెన సతీష్, కటుకూరి తిరుపతి, గంగాధరి రాజన్న, నేరెళ్ల నరేష్ గౌడ్, పులి మదినేష్, గాజుల సదానందం, ఎండీ నిజామోద్దీన్. కార్యవర్గ సభ్యులు: రేగుంట వెంకటేష్, తోడుపునూరి కృష్ణమూర్తి, రామటంకి భీమరాజ్, కుమ్మరి మల్లేష్, దుస్తా వివేక్ సాయి, కుర్ర శ్రీకర్, రామగిరి రాము, ఎండీ నజీర్. సోదరి శ్రీనివాస్.ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల కేటాయింపు, జైపూర్ మండల కేంద్రంలో ప్రెస్ భవనం ఏర్పాటు వంటి ప్రధాన డిమాండ్ల సాధనకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలను కలిసి వినతులు అందించడంతోపాటు భవిష్యత్ కార్యాచరణ రూపొందించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, ఐక్యత కోసం జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణతో ముందుకు సాగాలని నూతన కార్యవర్గం నిర్ణయించింది.

దివంగత ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి

రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించిన

కొమ్మూరి ప్రతాప్ రెడ్డి. లక్ష్మణ్ గౌడ్

కుటుంబానికి అండగా నిలుస్తూ...

ఇందిరమ్మ ఇల్లు, ఉద్యోగం, కల్పిస్తామని, హామీ.

బచ్చన్నపేట మండలం, కొన్నె గ్రామానికి చెందిన దివంగత ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని ఈరోజు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ.... రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు..ఉద్యమకారుల త్యాగాలను గుర్తిస్తూ, వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ""మానవతా దృక్పథం"" పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్, అద్దంకి దయాకర్ గారు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, చేర్యాల మండల అధ్యక్షులు మంజ మల్లేశం, టౌన్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, జనగామ నియోజకవర్గ, మండల పట్టణ గ్రామ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

43వ రోజుకు చేరుకున్న బీసీ రాజ్యాధికార మహా పాదయాత్ర

తీన్మార్ మల్లన్న పాదయాత్రకు అడుగడుగునా ప్రజల మద్దతు..

హైదరాబాద్ తెలుగుకె న్యూస్.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార మహా పాదయాత్ర గురువారం 43వ రోజుకు చేరుకుంది. మునుగోడు నుంచి సంస్థాన్ నారాయణపురం వైపు కొనసాగుతున్న పాదయాత్రకు మార్గమధ్యంలోని పలు గ్రామాల్లో ప్రజలు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతూ సంఘీభావం ప్రకటించారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వివరించిన డ్రైవర్ సత్తయ్యపాదయాత్రలో భాగంగా లింగారెడ్డి నగర్ వద్ద నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ సత్తయ్య తీన్మార్ మల్లన్నను కలిసి ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పాదయాత్రకు తన మద్దతు ప్రకటించారు.మల్లన్నకు శాలువాతో సత్కారంకొంపెల్లి గ్రామం వద్ద ఇప్పర్తి గ్రామ ఉపసర్పంచ్ సైదులు తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బీసీ రాజ్యాధికార యాత్రకు సంఘీభావం తెలిపారు.అదేవిధంగా మునుగోడు నుంచి సంస్థాన్ నారాయణపురం వెళ్లే మార్గంలో చీకటిమామిడి మాజీ ఉపసర్పంచ్ సైదులు యాదవ్, సర్పంచ్ కరాటే లింగయ్య మల్లన్నను కలిసి పాదయాత్రకు తమ మద్దతు ప్రకటించారు.చల్మెడ గ్రామస్తుల సంఘీభావం పాదయాత్ర మార్గమధ్యంలోని చల్మెడ గ్రామానికి చెందిన ప్రజలు తీన్మార్ మల్లన్నను కలిసి యాత్రకు సంఘీభావం తెలిపారు. బీసీలకు రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత వాటా కల్పించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న బీసీ రాజ్యాధికార పాదయాత్రకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వెల్లడించారు.



బీఆర్ఎస్ పార్టీ పోరాటానికి విజయం...

అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీలక్ష్మి-

-శ్రీనివాస రైస్ మిల్లును సీజ్ చేసిన అధికారులు!

అధికారుల సీజ్‌తోనైనా నిజాలు బయటకు రావాలి...

రైతుల ధాన్యం, ప్రభుత్వ సొమ్ముకు న్యాయం జరగాలి!



మంచిర్యాల జిల్లా నెన్నెలలోని నందులపల్లి శ్రీలక్ష్మి--శ్రీనివాస రైస్ మిల్లులో జరుగుతున్న అక్రమాలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన పోరాటం ఫలితంగా అధికారులు స్పందించి రైస్ మిల్లును సీజ్ చేయడం హర్షణీయం. బీఆర్ఎస్ పార్టీ నాయకులు లేవనెత్తిన ప్రశ్నలు, చేసిన పోరాటం వృథా కాలేదని ఈ పరిణామం మరోసారి నిరూపించింది.పలు దినపత్రికలో నవంబర్ 5న ప్రచురితమైన కథనం ప్రకారం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రైస్ మిల్లును తనిఖీ చేసి, ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యం విషయంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై నిల్వలను పరిశీలించి, పంచనామా నిర్వహించి మిల్లును సీజ్ చేశారు. ధాన్యం మిల్లింగ్ లెక్కలు, నిల్వలకు సంబంధించిన వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు.ఇక్కడ కొన్ని ప్రశ్నలకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలి.

1. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యం విషయంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు ఇంతకాలం ఎందుకు పట్టించుకోలేదు?
2. బీఆర్ఎస్ నాయకులు పోరాటం చేయకపోతే అధికారులు స్పందించేవారా?
3. మిల్లులో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలకు బాధ్యులెవరు?
4. ప్రభుత్వ ధాన్యం లెక్కల్లో తేడాలు ఉంటే దానికి బాధ్యత వహించేది ఎవరు?
5. కేవలం మిల్లును సీజ్ చేయడంతో సరిపెడతారా? లేక పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారా?

బీఆర్ఎస్ పార్టీ డిమాండ్స్ ఏమిటంటే...

మిల్లును సీజ్ చేయడం కేవలం ఆరంభం మాత్రమే. జరిగిన అక్రమాలపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజాలను ప్రజల ముందుంచాలి.

అధికారులు ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకోవడం మంచిదే. కానీ ప్రజల సొమ్ము దుర్వినియోగమైతే, రైతుల కష్టార్జితం అక్రమాలకు గురైతే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు.

ప్రశ్నించిన గొంతును అణచలేరు... పోరాడిన బీఆర్ఎస్ పార్టీని ఆపలేరు!ప్రజల పక్షాన, రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుంది.ఈ రైస్ మిల్లు విషయంలో కాంగ్రెస్ పార్టీ అక్రమ రాజ కా అట్రాసిటీ కేసు నమోదు చేసిన ఏ రాజకీయ పార్టీ ఒత్తులకు బయటపడకుండా దీ=నా పార్టీ నాయకుల పోరాటం తో విజయం సాధించారు చట్టం ముందు అందరూ సమానులే అని మరోసారి గుర్తించడం జరిగిందిఅతి త్వరలో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ వారికి కూడా ఈ విషయంపై ఫిర్యాదు చేయడం జరుగుతుంది.ఎందుకు అనగా ఒక ఎస్సీ మహిళను బినామీగా పెట్టి రైస్ మిల్లని నడిపి దాని ప్రయోజనాన్ని పొందుతున్నారు కాబట్టి.

బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో నెన్నెల గ్రామ దీ=నా పార్టీ సర్పంచ్ వీణ ఇబ్రహీం గారు. తుడుం దెబ్బ అధ్యక్షుడు మానేపల్లి భీమయ్య(శ్రీను),పార్టీ గ్రామ అధ్యక్షుడు భీమరాజుల శ్రీనివాస్,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుర్గం క్రిష్ణ స్వామి, అబ్బర్ల శ్రీశైలం,ఆశన్న, తాజ్, సంతోష్, దుర్గయ్య, ప్రవీణ్, సర్వర్ పాషా, నవీన్, చోటు, తదితరులు పాల్గొన్నారు

కట్టిన ఇల్లు పెట్టిన పాయ్యిలెక్క ఉన్న తెలంగాణను రేవంత్ అనే అరాచక శక్తిఎట్లా నాశనం చేసిండో కొన్ని ఉదాహరణలు చూడండి:



సంక్షోభంలో వ్యవసాయం: కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, ఇంకా ఇతర ప్రాజెక్టులను పడావుపెట్టి ఈ ఒక్క సంవత్సరమే 1000 టీఎంసీల నీరు వృధాగా కిందికి వదిలేసిండు. రైతుబంధు బంద్ పెట్టి, రైతుకు పెట్టుబడి సాయంలేక మళ్ళీ అప్పుల పాలయ్యేలా చేసిండు. కరెంటు కొరత, విత్తనాల కొరత, యూరియా కొరత, ఇట్లా ప్రతి దానికి కొరత సృష్టించి వ్యవసాయాన్ని చావుదెబ్బ తీసిండు. ఆరుగాలం శ్రమించి, పంట పండించి మార్కెట్‌కు తెస్తే, దాన్ని సరైన సమయంలో కొనక, వర్షాల పాలుజేసిండు. రైతుబీమా బంద్ పెట్టి, చివరికి రైతన్న మరణిస్తే, కుటుంబాలు రోడ్డున పడేలా చేసిండు.ఇబ్బందుల్లో విద్యార్థులు, యువత: 1000 రెసిడెన్షియల్ స్కూళ్లు కేసీఆర్ పెడితే, కనీసం అందులో సరైన భోజనం పెట్టక, వేలాది మంది ఆసుపత్రుల పాలయ్యారు ఫీజ్ రీయింబర్స్మెంట్ ఆపేయడంతో లక్షలాది విద్యార్థులు సర్టిఫికెట్లు రాక రోడ్డునపడ్డారు ఒక్క ఏడాదిలో రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిండు రేవంత్, రెండేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు.



ఈరోజు బెల్లంపల్లి కి విచ్చేసిన పీపుల్స్ వార్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీమతి సలాకుల సరోజ వివేక గార్లు ప్రభుత్వం ఆదేశాల మేరకు మహారాష్ట్ర లో లొంగిపోయి ఈరోజు బెల్లంపల్లి కి విచ్చేసిన సందర్భంగా బెల్లంపల్లి కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు గౌస్ భాయ్ వారి సతీమణి గంగ శాలువ తో సత్కరించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు... వారి యొక్క మిగతా జీవితం ఆనందంగా గడవాలని కోరారు..

ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తయితే ఎంత కరువు వచ్చినా శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుండి నీటిని తీసుకొని రైతులకు సాగునీరు అందించవచ్చు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

ఆర్ అండ్ బి సినిమా ఆటోగ్రాఫి శాఖల మంత్రి

తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో నిర్వహించిన నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రమాణస్వీకారానంతరం మంత్రి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల పదవులు అత్యంత కీలకమైనవని, రైతులకు సంబంధించి ఈ పదవులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, రైతులకు సేవ చేసే అవకాశం వీటి ద్వారా లభిస్తుందని అన్నారు. నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నల్గొండ మార్కెట్ కు సంబంధించి రెండవ పాలకవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని అన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తును ప్రస్తుతం అన్ని రాష్ట్రాలలో అమలు చేస్తున్నాయని, ఇది గర్వకారణం అని అన్నారు. ఎస్ఎల్బీసీ ద్వారా ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించడమే కాకుండా జిల్లా అంతటికి సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో 2000 కోట్ల రూపాయలతో చేపట్టిన ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు పనులు గత ప్రభుత్వ హయంలో నిలిచిపోగా, ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులను తిరిగి చేపట్టామని, దురదృష్టవశాత్తు మధ్యలో మళ్లీ పనులు ఆగగా ఇటీవలే పనులు ప్రారంభించి చురుకుగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. బ్రాహ్మణ వెల్లేములను కూడా తమ హయాంలోనే చేపట్టడం జరిగిందని, ఇప్పటివరకు 35000 ఎకరాలకు సాగునీరు అందించగా, లక్ష ఎకరాలకు తాగునీటిని అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. ఎస్ఎల్బీసీ ద్వారా జిల్లా మొత్తం సస్యశ్యామలం చేయడానికి కంకణం కట్టుకొని పని చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులకు సేవ చేయడం అదృష్టంగా ప్రతి ఒక్కరు భావించాలని అన్నారు. ఏఎంఆర్పి కాలువల లైనింగును 450 కోట్ల రూపాయలు తో చేపట్టడం జరిగిందని, ముశంపల్లి సబ్ స్టేషన్ మంజూరు చేయించడం జరిగిందని, అలాగే రోడ్డు మంజూరు చేయించామని తెలిపారు. జిల్లాలో కాలువలు ,రిజర్వాయర్లు పూర్తయితే చుట్టుపక్కల బోర్లు రీఛార్జ్ అవుతాయని అన్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి జిల్లా, రాష్ట్ర ప్రజలకు ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, తదితరులు హాజరయ్యారు. కాగా నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బి. హేమలత వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ గా వి .శ్రీనివాస్ గౌడ్ తో పాటు ,డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

పరామర్శ



బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామానికి చెందిన జుమ్మిడి సురేందర్ గారి సోదరి జ్యోతి గారు ఇటీవల మృతి చెందగా,వారి నివాసానికి వెళ్లిన బెల్లంపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ దుర్గం చిన్నయ్య గారు కుటుంబ సభ్యులను పరామర్శించి,జ్యోతి గారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొట్లపల్లి సుభాష్ రావు, మండల యూత్ అధ్యక్షులు కొత్తపల్లి మహేందర్, రమటెంకి మల్లేష్, ఆగిడి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు ఆగిడి భీమరాజు,బోరిగం దేవేందర్,అయిల్ల కృష్ణ, గ్రామ అధ్యక్షులు మామిడి శ్రీనివాస్,గంధం తిరుపతి,ఆగిడి వెంకటేష్,ఆగిడి రాజయ్య,ఆగిడి శంకర్,అట్కాపురం బాపు, ఆగిడి విష్ణువర్ధన్, జుమ్మిడి రవీందర్, జూడి స్వామి, ఆగిడి బానేష్, మడిగల దేవేందర్, పగిడి తరుణ్, ఆగిడి శివ, ఆగిడి రాయమల్లు, రమటెంకి శివ,తోకల హరీష్,ఎస్.కె.సజన్, బత్తుల రమేష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

చలికాలంలో చల్లటి నీళ్లు తాగుతున్నారా.

అందరూ ఎండాకాలంలో చల్లటి నీరును తప్పకుండా తాగుతూ ఉంటారు. అయితే కొంతమంది చలికాలంలో కూడా చల్లటి నీరును తాగుతూ ఉంటారు. అయితే ఈ చలికాలంలో ఈ నీటిని తాగితే మరుసటి రోజు జలుబు లాంటి సమస్యలు వచ్చి ఎంతో ఇబ్బంది పెడుతూ ఉంటాయి.అలాగే ఛాతిలో కఫం, తలనొప్పి లాంటి సమస్యలు కూడా ప్రారంభమవుతూ ఉంటాయి. ఇంకొందరు మాత్రం వేడి నీళ్లు తాగుతూ ఉంటారు. అలాగే చల్లటి నీరు తాగే అలవాటు ఉన్నవాళ్లు ఎప్పుడు చల్లటి నీటిని తాగుతూ ఉంటారు. అయితే చలికాలంలో ఈ చల్లటి నీళ్లను తీసుకోవడం. వల్ల ఆరోగ్యం పై ఎఫెక్ట్ పడుతూ ఉంటుంది. చల్లటి నీరు గొంతును అధికంగా ఎఫెక్ట్ చేస్తూ ఉంటుంది. గొంతు నొప్పి వాయిస్ లాంటివి కోల్పోవడం లాంటి సంబంధిత సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ చలికాలంలో చల్లటి నీరు గుండెపై ఎక్కువగా ఎఫెక్ట్ పడుతూ ఉంటుంది. హృదయ స్పందన రేట్ ను అధికం చేస్తుంది.

యాదమరిలో ఎంపీటీసీ స్థానాలకు ముగిసిన పోలింగ్: స్వతంత్రుల గెలుపుపై ఆసక్తికర చర్చ! చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం



యాదమరి: మండలం నవంబర్ 5 తెలుగు కె న్యూస్ యాదమరి మండలంలోని యాదమరి, మాదిరెడ్డిపల్లి, సిద్ధారెడ్డిపల్లి స్థానాలకు నవంబరు 5వ తేదీన ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఈ ఎన్నికలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడంతో రికార్డు స్థాయిలో 75 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.పోలింగ్ ప్రక్రియను ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెంచల వీరేంద్ర, తహశీల్దార్ పార్థసారథి, ఉప నిరీక్షకులు (ఎస్టై) ఈశ్వరయ్య తమ సిబ్బందితో కలిసి పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని వసతులు కల్పించారు.కాగా, మండలంలో నమోదైన భారీ పోలింగ్ శాతాన్ని పరిశీలించిన పలువురు రాజకీయ విశ్లేషకులు, స్థానిక ప్రజలు ఈ మూడు స్థానాల్లోనూ స్వతంత్ర అభ్యర్థులు ఘన విజయం సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు. పోలింగ్ సరళిని బట్టి చూస్తే స్వతంత్ర అభ్యర్థులకే ప్రజాదరణ ఎక్కువగా కనిపిస్తోందని స్థానికంగా తీవ్ర చర్చ సాగుతోంది. గెలుపోటములపై స్పష్టత రావాలంటే లెక్కింపు పూర్తి అయ్యే వరకు వేచి చూడాల్సిందే.

జర్నలిస్టు రవీందర్‌కు కొవ్వొత్తులతో నివాళి

రవీందర్ మృతికి జర్నలిస్టుల నివాళి



అక్కన్నపేట,నవంబర్ 05 (తెలుగు కే 24 న్యూస్) అక్కన్నపేట మండలం గొల్లగుంట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కాశబోయిన రవీందర్ (40) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడంపై హుస్నాబాద్ నియోజకవర్గ జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. రవీందర్ మృతి జర్నలిజం రంగానికి, ఆయన కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం వార్తా సమాచారాన్ని చేరవేస్తూ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసిన మంచి జర్నలిస్టును కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు హనుమంతు నాయక్, అక్రమ్, వంశీకృష్ణ, ఠాకూర్ నర్సింగ్, దిలీప్, మార్క రాజు, మహమ్మద్ జావీద్, పచ్చిమట్ల నరేష్, మాటూరు గోపి, ఖాన్, షేక్ అక్బర్, నల్ల రాజిరెడ్డి, గూడూరు స్టీఫెన్, గంగారపు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి వేళ పేద ఎస్టీ కుటుంబంపై కాంగ్రెస్ కక్షసాధింపా?

బీజేపీ తరఫున వార్డు సభ్యుడిగా గెలిచినందుకే కట్ట ప్రవీణ్ ఇంటిని కూల్చివేశారా

30 ఏళ్ల నివాసాన్ని తొలగించడంపై బీజేపీ ఆగ్రహం..

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్



కోహెడ ఖ24 చీజుఔ ప్రత్యేక కథనం దీపావళి పండుగ వేళ పేదల ఇళ్లలో వెలుగులు నింపాల్సిన ప్రభుత్వం.. ఓ పేద ఎస్టీ కుటుంబానికి నిలువ నీడ లేకుండా చేసిందని బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో గత 30 ఏళ్లుగా నివాసముంటున్న కట్ట ప్రవీణ్ కుటుంబానికి చెందిన ఇంటిని రెవెన్యూ అధికారులు తొలగించడంపై రాజకీయ వివాదం రాజుకుంది.బీజేపీ తరఫున వార్డు సభ్యుడిగా గెలిచినందుకే కక్షసాధింపా కట్ట ప్రవీణ్ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో పాటు, బీజేపీ తరఫున వార్డు సభ్యుడిగా పోటీ చేసి గెలుపొందిన నేపథ్యంలో రాజకీయ కక్షసాధింపుతోనే ఆయన నివాసాన్ని తొలగించారని బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. 30 ఏళ్లుగా నివాసముంటున్న పేద కుటుంబాన్ని ఒక్కసారిగా నిరాశ్రయులుగా చేయడం దారుణమని మండిపడ్డారు. ఇదేనా ఇందిరమ్మ పాలన.. ఇదేనా ప్రజాపాలన? పేదలకు అండగా ఉంటామని, ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం.. ఒక పేద ఎస్టీ కుటుంబానికి ఉన్న నివాసాన్ని తొలగించడం ఎంతవరకు సమంజసమని బీజేపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. దీపావళి వేళ ఆ ఇంట్లో దీపాలు వెలగాల్సింది పోయి, కుటుంబ సభ్యుల జీవితాల్లో చీకట్లు నింపారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి బీజేపీ డిమాండ్‌కట్ట ప్రవీణ్ కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని, ఇంటి తొలగింపుతో జరిగిన నష్టానికి తగిన పరిహారం అందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయంగా గెలవడం నేరమా? పేద ఎస్టీ కుటుంబానికి న్యాయం చేయలేరా కట్ట ప్రవీణ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తుందా? లేక నిరాశ్రయులైన కుటుంబం కన్నీళ్లను పట్టించుకోకుండా వదిలేస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే.


నిద్ర లేవగానే కాఫీ తాగొచ్చా?

ప్రతి ఒక్కరి ఉదయం భిన్నంగా ప్రారంభమవుతుంది. కొంతమంది నడక తర్వాత నిమ్మరసం తాగుతారు. మరికొందరు బెడ్‌పైనే కాఫీ కోసం తహతహలాడుతుంటారు. అయితే, నిద్ర లేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉన్నవారిలో మీరు కూడా ఒకరైతే, అలా చేయకుండా ఉండండి. లేచిన ఒక గంట వరకు మనం కాఫీ ఎందుకు తాగకుండా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.నిద్రలేచిన గంటలోపు కాఫీ తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. దీనికి కొన్ని కారణాలున్నాయి. నిద్ర లేవగానే కాఫీ తాగితే చురుగ్గా ఉండేందుకు దోహదపడుతుందని భావిస్తుంటారు. కానీ నిజం అందుకు విరుద్ధంగా ఉంది. పగటిపూట మన మెదడు అడెనోసిన్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తుందని, అది నిద్రపోయేలా చేస్తుందని నిపుణులు అంటున్నారు. మనం ఎక్కువసేపు మెలకువగా ఉన్నప్పుడు మెదడులో అడెనోసిన్ తయారవుతుంది. దీని వల్ల మనకు నిద్ర రావడం మొదలవుతుంది. కానీ మనం కెఫీన్ తీసుకున్న వెంటనే అది అడెనోసిన్ రిసెప్టర్లను అడ్డుకుంటుంది. ఇది మిమ్మల్ని అప్రమత్తంగా ఉంచుతుంది. మేల్కొలపడానికి సహాయపడుతుంది.

అలుపెరుగని పోరాటయోధుడు నల్ల నర్సింహులు

వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యకులు చకిలం ఉపేందర్


వరంగల్ సెప్టెంబర్.తెలుగు కె న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో టైగర్ నల్లా నర్సింహులు అలుపెరుగని పోరాట యోధుడని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చకిలం ఉపేందర్ అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం వరంగల్ హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ల అధ్వర్యంలో చకిలం ఉపేందర్ అధ్యక్షతన గురువారం జరిగిన తెలంగాణ టైగర్ నల్లా నర్సింహులు 33వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. ఈ తరం ప్రజలు వారి స్ఫూర్తిని పొంది ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్సా జనార్దన్ మాట్లాడుతూ నల్లా నర్సింహులు నిరంకుశ విస్నూరు దొరను, భూస్వామ్యుల ఆగడాలను ఎదిరించి ఎన్నో కేసులను ఎదుర్కొన్నారని, వారితో తనకు గల సహచర్యాన్ని అనుభవాలను పంచుకున్నారు. తొర్రూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వీర వెంకట రత్నం మాట్లాడుతూ నల్లా నర్సింహులు జీవిత చరిత్ర చదివి ప్రేరణ పొందానని నల్ల నర్సింహులు తీవ్ర నిర్బంధంలో కూడా తను నమ్మిన ఆశయాలకోసం పోరాడారని, తెలంగాణ పేద రైతులకోసం ఉరికొయ్యలను కూడా ఎదిరించి పోరాడిన చరిత్ర వారిదని, యువతరం తెలంగాణ పోరాటయోధులను మరువరాదని అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ నల్లా నరసింహులు భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడారని, ఆయన పోరాట స్ఫూర్తిని పొంది బహుజనుల హక్కుల కోసం ఐక్య పోరాటం చేయాలని అన్నారు. వరంగల్ బార్ మాజీ అధ్యక్షులు వలుస సుధీర్ మాట్లాడుతూ నల్ల నర్సింహులుకు అనాటి పాలకులు మూడుసార్లు ఉరిశిక్ష విధించబడినప్పటికీ ఆయన ధైర్యం కోల్పోలేదని, న్యాయస్థానాల్లో సైతం ధైర్యంగా తన వాదనలు వినిపించారని ఆయన ధైర్యసాహసాలను చూసి పోలీసు అధికారులు సైతం ఆశ్చర్యపోయేవారని అంటూ ఆయన భార్య వజ్రమ్మ త్యాగం కూడా అనన్యమైనదని, నల్లా నరసింహులు భార్య వజ్రమ్మ కూడా పోరాట జీవితంలో అనేక కష్టాలను ఎదుర్కొన్నారనిభర్త ఉద్యమంలో ఉన్న సమయంలో ఆమెను కూడా అరెస్టు చేసి జైలులో ఉంచారని, జైలులో ఉన్నప్పుడే ఆమె ఒక ఆడశిశువుకు జన్మనిచ్చినట్లు తెలియజేస్తూ పీడిత ప్రజల విముక్తి కోసం నల్లా నర్సింహులు తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత పోరాట యోధుడని అలాంటి మహానీయుల నుండి బహుజన సమాజం స్ఫూర్తి పొంది అసమానతలను ప్రశ్నించే చైతన్యాన్ని సాధించి ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ లు తమ హక్కులకోసం ఏకమై ఐక్య ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మరుగునపడిన నల్ల నర్సింహులు చరిత్రను భావితరాలకు అందించాలని తన వయసును లెక్కచేయకుండా అవిరామంగా



కృషి చేస్తున్న సామాజిక వేత్త పెద్దలు దాసరి జనార్దన్ ను వరంగల్ బార్ అధ్యక్షులు చకిలం ఉపేందర్ శాలువతో సత్కరించారు. ఈ సమావేశంలో ఇరు బార్ అసోసియేషన్ల కార్యదర్శులు ఆర్ నాగేంద్ర చారి, ఊరుగొండ నరేందర్, ఉపాధ్యక్షురాలు వి లలితకుమారి, రఘుపతి, సంయుక్త కార్యదర్శి ఆడెపు సునిల్, సీనియర్ న్యాయవాదులు దాసరి ప్రేమ్ సాగర్, సాయిని నరేందర్, చిల్లా రాజేంద్ర ప్రసాద్, విలాసాగరం సురేందర్ గౌడ్, నీలా శ్రీధర్, సిద్దు నాయక్, నర్సింగరావు, జన్ను పద్మ, నర్సింగ్, గంజి రమేష్, రాచకట్ల కృష్ణ, కుసుమ జగదీష్, పాము శరత్, నల్ల మహాత్మ, గురిమిల్ల రాజు, కర్రు పావని, ఓరుగంటి కోటేశ్వర్ తదితర న్యాయవాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశం

జయప్రదం చేయండి....



సామాజిక పరివర్తకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకుతేదీ 11-11-2026, సమయం-ఉదయం 11 గంటలకు, స్థలం-ఉట్నూరు ఆదిలాబాద్ జిల్లా.....ముఖ్య అతిథులుగా: -లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ్గా మీ ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్, బొమ్ము శేఖర్ మాదిగ (ఉస్మానియా యూనివర్సిటీ) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్
-ఆదిలాబాద్ జిల్లా, నిర్మల్ జిల్లా, ఆసిఫాబాద్ జిల్లా, మంచిర్యాల జిల్లా కు సంబంధించిన మీఖీ మండల మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు మరియు ప్రతి మండల కేంద్రం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెస్ ఎఫ్ సమావేశాన్ని జయప్రదం చేయండి
ప్రతి జిల్లాలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బాధ్యులు బాధ్యతగా ప్రతి మండలం నుండిమీఖీ నాయకులను పంపించవలెనని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ నుండి పిలుపునిస్తున్నాం....
ఈ యొక్క కార్యక్రమానికి ఆదిలాబాద్ నిర్మల్ ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాకు సంబంధించిన వీక్రూా మీస్రా మీఖీ నాయకులందరూ పాల్గొని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి...
సామాజిక ఉద్యమ నమస్కారాలతో.......
-ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా
మీఖీ కమిటీ

కలబందతో మెరిసే అందం..

మన వయసు ఎంత పెరిగినా కూడా అందం మాత్రం తరగకూడదని అని అనుకుంటారు. ఇందులో ముఖ్యంగా ఆడవాళ్లు ముందుంటారు. అందం కోసం వారు పడే తపన అసలు అంతా ఇంతా కాదు. అందులో కూడా ఇంట్లో ఏమైనా ఫంక్షన్స్ ఉన్నాయి అంటే ఖచ్చితంగా వాళ్లే అందరికంటే అందంగా మారి హైలెట్ కావాలనుకుంటారు.అయితే ముఖానికి ఎక్కువగా క్రీమ్ లు ఇంకా బ్యూటీ ప్రొడక్ట్స్ ను వాడటం వల్ల చర్మం ఖచ్చితంగా దెబ్బతింటుంది. వాటికి బదులు ఇంట్లోనే కొన్ని టిప్స్ పాటిస్తే చాలా మంచి ఫలితం ఉంటుంది.ముఖం అందంగా, కాంతివంతంగా, ముడతలు, మచ్చలు ఇంకా మొటిమలు లేకుండా ఉండాలంటే.. అలోవెరా ను వాడటం చాలా మంచిది. అయితే మార్కెట్లో దొరికే అలోవెరా జెల్ ని కాకుండా మనకు సహజసిద్ధంగా దొరికే అలోవెరాను వాడాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.ఎందుకంటే ఇందులో టైప్ 3 కొల్లాజెన్ ఉంటుంది. ఇది చర్మం బిగుతుగా తయారయ్యేందుకు చాలా బాగా సహాయపడుతుంది. మనం తాజా కలబంద గుజ్జును తీసుకుని చర్మంపై ముడతలు ఉండే చోట రాసి మసాజ్ చేసుకోవాలి. ఇక ఒక గంట తర్వాత గోరువెచ్చని నీటితో స్నానం చేయాలి లేదా వాటిని కడిగేసుకోవాలి. అయితే ముడతలు రాకూడదు అనుకునే చోట కూడా కలబంద గుజ్జును రాయెుచ్చు. ఇంకా అలాగే బరువు తగ్గడం వల్ల చర్మం ముడతలు పడినవారు కూడా కలబందను ఇలా రాస్తే చర్మం బిగుతుగా మారి.. ముడతలు పోయి చాలా అందంగా కనిపిస్తారు. మొటిమలు ఉన్నవారు కలబంద గుజ్జులో పసుపు కలిపి రాస్తే అవి ఈజీగా తగ్గుతాయి. ఇంకా అలాగే ట్యాన్ కూడా పోతుంది.అరికాలిలో ఆనలు ఉన్నవారికి కలబంద మంచి మెడిసిన్ లా పని చేస్తుంది. ఈ కలబందలో పసుపు కలిపి.. ఒక క్లాత్ లో వేసి ఆనలు ఉన్న చోట రాత్రి పడుకునే ముందు కట్టాలి. ఉదయం పూట లేచాక ఆ కట్టును తీసివేయాలి.

అల్లం తాజాగా ఉండాలంటే..?

సాధరణంగా అల్లంని అందరూ కూడా కూరల్లో ఎక్కువగా ఉపయోగిస్తూంటారు. అసలు అల్లం ఉండని ఇల్లు ఉండదు అంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే కొందరు అల్లం టీ ఎక్కువగా తాగుతుంటారు. ఇంకా మరికొందరు వంటల్లో దీన్ని ఎక్కువగా ఉపయోగిస్తూంటారు.వంటగదిలో అల్లానికి చాలా ప్రత్యేక స్థానం ఉంది.మాంసాహార వంటల్లో అల్లాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. ఈ అల్లంలో సహజ యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. కాబట్టి ఇది జీర్ణక్రియను ఈజీగా పెంచుతుంది.ఇంకా అంతే కాకుండా.. కడుపు నొప్పి నుంచి కూడా ఉపశమం ఇస్తుంది. అలాగే అల్లాన్ని చాలా మంది కూడా ఫ్రిడ్జ్ లలో స్టోర్ చేస్తారు. అలా చేస్తే అల్లం చాలా త్వరగా ఎండిపోతుంది. అలా ఫ్రిడ్జ్ లోనే కాకుండా.. బయట కూడా అల్లాన్ని మీరు ఈజీగా స్టోర్ చేసుకోవచ్చు.ఒక వేళ ఇంట్లో మీరు అల్లంని ఫ్రిడ్జ్ లో స్టోర్ చేయాలనుకుంటే.. గాలి చొరబడని ఓ జిప్ కవర్ లో గానీ లేదా కంటైనర్స్ లో అయినా దీన్ని స్టోర్ చేసుకోవచ్చు. ఇలా చేస్తే అల్లం ఎప్పటికీ ఎండిపోదు.ఇక కట్ చేసిన అల్లం ముక్కలు నేరుగా ఫ్రిడ్జ్ లో పెడితే అవి ఈజీగా పాడైపోతాయి. కాబట్టి తరిగిన అల్లంను ఫ్రిజ్ లో గాలి చొరబడని డబ్బాలో కూడా స్టోర్ చేసుకోవచ్చు.అయితే ఫ్రిడ్జ్ లేని వారు అల్లంని బయట కూడా చక్కగా స్టోర్ చేసుకోవచ్చు. టిష్యూ పేపర్ లేదా నార్మల్ పేపర్ లో దీన్ని చుట్టి జిప్ లాక్ బ్యాగ్ లో పెట్టుకోవచ్చు.అల్లంని ఎండలో ఎక్కువగా ఉంచకుండా.. చల్లని పొడి ప్రదేశంలో స్టోర్ చేయాలి. అయితే స్టోర్ చేసేటప్పుడు మాత్రం అల్లం అస్సలు తడిగా ఉండకూడదు. అది బాగా ఆరిపోవాలి.ఇక అల్లం తొక్క తీసి దాన్ని చిన్న ముక్కలుగా కట్ చేసి వెనిగర్, పంచదార నీరు కలిపిన మిశ్రమంలో ఉంచితే అల్లం త్వరగా పాడవ్వదు.అల్లం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. దీన్ని కరెక్ట్ గా వాడితే చాలా అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇది రోగ నిరోధక శక్తిని పెంచడమే కాకుండా.. అధిక బరువును ఈజీగా తగ్గిస్తుంది. అలాగే బ్లడ్ షుగర్ ను నియంత్రించడమే కాకుండా, కండరాల్లో నొప్పికి, జలుబు ఇంకా దగ్గులకు కూడా అల్లం ఈజీగా ఉపశమనం కలిగిస్తుంది.

ఆరెంజ్ తినడం వల్ల లాభాలు..

నారింజ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ఎందుకంటే ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి కాంప్లెక్స్, ఫ్లేవనాయిడ్, అమినో యాసిడ్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్ వంటి మూలకాలు ఎక్కువగా ఉంటాయి.నారింజ పండు ఆరోగ్య పరంగా చాలా ప్రయోజనకరమైనదని రుజువు చేస్తుంది. కానీ నారింజ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఆరెంజ్ తినడం వల్ల కలిగే లాభాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.నారింజ పండును తీసుకోవడం గుండెకు చాలా మేలు కలుగుతుంది. ఎందుకంటే నారింజలో పొటాషియం,విటమిన్ సి అనేవి చాలా పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి మీరు నారింజను తీసుకుంటే అది గుండెను చాలా ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా అలాగే, ఒక వ్యక్తి కొలెస్ట్రాల్ స్థాయి చాలా ఎక్కువగా ఉంటే, అది కూడా ఈజీగా నియంత్రణలో ఉంటుంది.ఈ నారింజ పండ్లను తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బాగా బలపడుతుంది. ఎందుకంటే నారింజ పండులో విటమిన్ సి అనేది పుష్కలంగా లభిస్తుంది. కాబట్టి, మీరు ప్రతిరోజూ కూడా నారింజను తీసుకుంటే, మీరు ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ బారిన పడకుండా చాలా వరకు ఈజీగా నివారించవచ్చు.ఈ నారింజ పండు రక్తపోటు రోగులకు చాలా ఉపయోగకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే నారింజలో పొటాషియం అనేది ఎక్కువ మొత్తంలో ఉంటుంది. అందుకే నారింజ పండ్లను తీసుకుంటే రక్తపోటు ఈజీగా అదుపులో ఉంటుంది.అలాగే ఈ నారింజ పండులో విటమిన్ ఎ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మీరు ప్రతిరోజూ నారింజ పండును తీసుకుంటే, ఇది చాలా కంటి సంబంధిత సమస్యలను నయం చేస్తుంది. కంటిశుక్లం వచ్చే ప్రమాదాన్ని కూడా ఈజీగా తగ్గిస్తుంది. నారింజ తినడం కడుపుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే నారింజలో మంచి మొత్తంలో పీచు అనేది లభిస్తుంది.కాబట్టి, మీరు ప్రతి రోజూ నారింజను కనుక తీసుకుంటే, అది జీర్ణవ్యవస్థను బాగా బలపరుస్తుంది. ఇంకా దీనితో పాటు, మలబద్ధకం కూడా తగ్గుతుంది.నారింజలో ఐరన్తో పాటు విటమిన్ సి ఎక్కువ మొత్తంలో ఉంటుంది.

ఈ సూప్ తాగితే ఏ జబ్బు రాదు

మనం ఆరోగ్యకరమైన ఆహారంగా తీసుకునే చిరుధాన్యాలలో ఖచ్చితంగా జొన్నలు కూడా ఒకటి. ఎందుకంటే ఈ జొన్నల్లో మన శరీరానికి అవసరమయ్యే పోషకాలతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. జొన్నలతో మనం ఎక్కువగా సంగటి ఇంకా రొట్టె వంటి వాటిని మాత్రమే తయారు చేస్తూ ఉంటాము. వీటితో పాటు మనం జొన్న పిండితో బాగా రుచిగా ఉండే సూప్ ను కూడా తయారు చేసుకోవచ్చు. జొన్నపిండితో చేసే ఈ సూప్ చాలా రుచిగా ఇంకా ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే దీనిని తీసుకోవడం వల్ల మనం రుచితో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చు. జొన్నపిండితో రుచిగా ఇంకా సులభంగా సూప్ ను ఎలా తయారు చేసుకోవాలి.అలాగే ఈ సూప్ ను తాగడం వల్ల మనకు కలిగే ప్రయోజనాలు ఏమిటి? వంటి పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం్ణ. జొన్నపిండి సూప్ ను తయారు చేయడం చాలా తేలిక. ఇందు కోసం ఒక జార్ లో అర టీ స్పూన్ జీలకర్ర, ఒక పచ్చిమిర్చి ఇంకా ఒక ఇంచు అల్లం ముక్క వేసి పేస్ట్ లాగా చేసుకోవాలి.ఆ తరువాత ఒక గిన్నెలో మూడు టేబుల్ స్పూన్ లజొన్నపిండిని తీసుకుని అందులో అర కప్పు నీళ్లు పోసి ఉండలు లేకుండా కలుపుకోవాలి. ఆ తరువాత ఒక గిన్నెలో రెండు గ్లాసుల నీళ్లు, కొద్దిగా క్యారెట్ తురుము, స్వీట్ కార్న్ ఇంకా గ్రీన్ బఠాణీ వేసి 5 నిమిషాల పాటు ఉడికించాలి. తరువాత మిక్సీ పట్టుకున్న పచ్చిమిర్చి పేస్ట్ వేసి మరో 5 నిమిషాలు పాటు ఉడికించాలి. ఆ తరువాత జొన్నపిండి మిశ్రమం, ఉప్పు వేసి మరో 5 నిమిషాల పాటు ఉడికించి స్టవ్ ని ఆఫ్ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల జొన్నపిండి సూప్ ఈజీగా తయారవుతుంది. ఇక దీనిని తీసుకోవడం వల్ల మనం రుచికి రుచిని ఆరోగ్యానికి ఆరోగ్యాన్ని మనం ఈజీగా సొంతం చేసుకోవచ్చు. జొన్నపిండి సూప్ ను ప్రతి రోజూ ఉదయం పూట అల్పాహారంగా తీసుకోవచ్చు.

నిద్ర లేవగానే కాఫీ తాగొచ్చా?

ప్రతి ఒక్కరి ఉదయం భిన్నంగా ప్రారంభమవుతుంది. కొంతమంది నడక తర్వాత నిమ్మరసం తాగుతారు. మరికొందరు బెడ్‌పైనే కాఫీ కోసం తహతహలాడుతుంటారు. అయితే, నిద్ర లేచిన వెంటనే కాఫీ తాగే అలవాటు ఉన్నవారిలో మీరు కూడా ఒకరైతే, అలా చేయకుండా ఉండండి. లేచిన ఒక గంట వరకు మనం కాఫీ ఎందుకు తాగకుండా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.నిద్రలేచిన గంటలోపు కాఫీ తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. దీనికి కొన్ని కారణాలున్నాయి. నిద్ర లేవగానే కాఫీ తాగితే చురుగ్గా ఉండేందుకు దోహదపడుతుందని భావిస్తుంటారు. కానీ నిజం అందుకు విరుద్ధంగా ఉంది. పగటిపూట మన మెదడు అడెనోసిన్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తుందని, అది నిద్రపోయేలా చేస్తుందని నిపుణులు అంటున్నారు. మనం ఎక్కువసేపు మెలకువగా ఉన్నప్పుడు మెదడులో అడెనోసిన్ తయారవుతుంది. దీని వల్ల మనకు నిద్ర రావడం మొదలవుతుంది. కానీ మనం కెఫీన్ తీసుకున్న వెంటనే అది అడెనోసిన్ రిసెప్టర్లను అడ్డుకుంటుంది. ఇది మిమ్మల్ని అప్రమత్తంగా ఉంచుతుంది. మేల్కొలపడానికి సహాయపడుతుంది. మీరు ఎప్పుడైనా కాఫీ తాగిన తర్వాత కూడా నిద్రతో ఇబ్బంది పడవలసి వస్తే, దానికి కారణం ఇదే. అదే సమయంలో కాఫీ తాగడానికి సరైన సమయం వచ్చినప్పుడు, మీరు నిద్రపోయిన తర్వాత, లేచిన తర్వాత కనీసం ఒక గంట వేచి ఉండాలి. ఆ తర్వాతే కాఫీ తాగాలి. వాస్తవానికి వ్యక్తిని మెలకువగా ఉంచే కార్టిసాల్ స్థాయి తగ్గడం ప్రారంభమవుతుంది. మీరు నిజంగా కాఫీ ప్రయోజనాన్ని పొందాలనుకుంటే, మీరు నిద్రలేచిన తర్వాత ఒక గంట వేచి ఉండాలి. మనం మేల్కొన్నప్పుడు మన కార్టిసాల్ స్థాయి గరిష్ట స్థాయికి చేరుకుంటుంది. ఒత్తిడితో సంబంధం ఉన్న కార్టిసాల్ అప్రమత్తంగా ఉండే సామర్థ్యాన్ని పెంచుతుంది. కాబట్టి మీ కార్టిసాల్ స్థాయి ఎక్కువగా ఉన్నప్పుడు మీరు కెఫిన్ తీసుకుంటే, అది కూడా దానికి వ్యతిరేకంగా పని చేస్తుంది. కాబట్టి మీరు ఒక గంట వేచి ఉండటం మంచిది.

'అయోధ్య'లో అవకతవకలు

గుర్తించిన కాగ్ నివేదిక

న్యూఢిల్లీ : స్వదేశ్ దర్శన్ పథకం కింద కేంద్రం అయోధ్య అభివృద్ధి ప్రణాళిక అమలులో అవకతవకలు జరిగినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) నివేదించింది. అక్రమాలలో కాంట్రాక్టర్లకు ప్రయోజనాలు ఉన్నాయని ఒక ఆంగ్ల దినపత్రిక వివరించింది. కాగ్ జనవరి 2015 నుంచి మార్చి 2022 మధ్య స్వదేశ్ దర్శన్ స్కీమ్‌ను ఆడిట్ చేసింది. ఆడిట్ నివేదిక బుధవారం పార్లమెంటులో సమర్పించబడింది. అలాగే, ఆరు రాష్ట్రాల్లోని ఆరు ప్రాజెక్ట్లు లేదా సర్క్యూట్‌లలో కాంట్రాక్టర్లకు రూ. 19.73 కోట్ల అనధికారిక ప్రయోజనాలు చేకూర్చినట్లు నివేదిక పేర్కొనటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయోధ్య ప్రాజెక్టుకు సంబంధించిన అనవసర ప్రయోజనాలపై కాగ్ నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాజకీయ నిర్మాణ్ నిగమ్ అమలు చేసే ఏజెన్సీ ద్వారా నిమగమైన కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ ధర రూ. 62.17 కోట్లలో ఐదు శాతం (రూ.3.11 కోట్లు) చొప్పున పనితీరు హామీని సమర్పించాల్సి ఉంటుంది. అయితే, కాంట్రాక్టర్ దాని రెన్యువల్ సమయంలో (సెప్టెంబర్ 2021) తక్కువ మొత్తంలో (అంటే రూ. 1.86 కోట్లు మాత్రమే) పనితీరు హామీని సమర్పించారు. ఇందుకు రికార్డులో ఎలాంటి కారణమూ చూపకపోవటం గమనార్హం. "అయోధ్యలోని గుప్తర్ ఘాట్ వద్ద పని 14 లాట్‌లుగా సమాన సైజులుగా విభజించబడింది. వివిధ ప్రైవేట్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించబడ్డాయి. అయినప్పటికీ, కాంట్రాక్టర్లు అందించే ఆర్థిక బిడ్‌లు లేదా రేట్లను తులనాత్మక విశ్లేషణ చేయడంలో ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ (ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్) తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. అదే కాంట్రాక్టర్‌లకు ఒకే రకమైన పనులు, మంజూరైన ఖర్చులను అందజేసింది. రూ. 19.13 లక్షలను ఆదా చేయటంలో విఫలమైంది" అని పేర్కొన్నది. ''ముగ్గురు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించిన తర్వాత వారి జీఎస్టీ రిజిస్ట్రేషన్లను రాష్ట్ర ప్రభుత్వం సుమోటోగా రద్దు

మైదా పిండి ఎక్కువగా తింటున్నారా..

ప్రస్తుత రోజుల్లో మైదాపిండి వాడకం విపరీతంగా పెరిగిపోయింది. మార్కెట్లో దొరికే చాలా రకాల ఆహార పదార్థాలలో మైదాపిండిని విపరీతంగా ఉపయోగిస్తున్నారు. బిస్కెట్లు, బ్రెడ్లు, పఫ్‌లు, రోల్స్, పిజ్జా, బర్గర్, మంచూరియా, సమోసా ఇలా ఏది చూసినా మైదాతోనే తయారు చేస్తుంటారు. గోధుమ పిండి కి బదులుగా మైదాపిండిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.. ముఖ్యంగా హొటల్స్ రెస్టారెంట్లు ఉపయోగించే చపాతీ, పూరి లలో కూడా ఈ మైదాపిండిని ఉపయోగిస్తున్నారు. మైదాలో ఎలాంటి పోషకాలు ఉండవు. కేలరీలు ఎక్కువగా ఉంటాయి. గోధమ పిండిలో ఫైబర్, విటమిన్లు, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు ఉంటాయి. రిఫైన్ చేసిన పిండిలో ఈ పోషకాలు ఉండవు, ఫైబర్ కంటెంట్ కూడా సున్నా ఉంటుంది. మైదాతో తయారు చేసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తింటే అనారోగ్య సమస్యలు తప్పవు. మరి మైదా పిండి ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మైదాపిండి మిమ్మల్ని ఎక్కువ సేపు నిండుగా ఉంచదు. ఇది ఆకలిని ప్రేరేపిస్తుంది. మీరు ఆహారం ఎక్కువగా తినేలా ప్రోత్సహిస్తుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. ఇది ఇన్సులిన్ స్రావాన్ని పెంచుతుంది. దీని కారణంగా బరువు కూడా పెరుగుతారు. ఊబకాయానికి కూడా దారితీస్తుంది. మైదా పిండిలో గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది.? మైదాలో అలోక్సాన్ పుష్కలంగా ఉంటాయి, ఇవి దయాబెటిస్‌ను ప్రేరేపిస్తుంది. మైదా గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను ఎక్కువగా విడుదల చేస్తుంది. ఇన్సులిన్‌ను మరింత పెంచుతుంది. మైదాని ఎక్కువగా తీసుకుంటే దయాబెటిస్ బారిన పడే అవకాశాలున్నాయి. శరీరంలో షుగరు లెవల్స్‌ని మైదా అమాంతంగా పెంచేస్తుంది. మైదాను గట్ జిగురు అని పిలుస్తుంటారు. దీనిలో ఫైబర్ కంటెంట్ ఉండదు. ఇది జీర్ణవ్యవస్థను నెమ్మదిస్తుంది. మైదా ఎక్కువగా తినేవారు ఒత్తిడి, మలబద్ధకం వంటి సమస్యలను దారితీస్తుంది. మైదా ఎక్కువగా తీసుకోవడం వల్ల డిప్రెషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంటుంది.

పచ్చిమిర్చి ఆరోగ్య ప్రయోజనాలు..

మాములుగా ప్రతి ఒక్కరి కిచెన్ లో పచ్చిమిర్చి అన్నది తప్పనిసరిగా ఉంటుంది. పచ్చిమిర్చిని చాలా రకాల వంటల్లో ఉపయోగిస్తూ ఉంటారు. పచ్చిమిర్చి వేయకపోతే చాలా రకాల వంటలు అసంపూర్తిగా ఉంటాయని చెప్పవచ్చు. పచ్చిమిర్చి వంటలకు కారాన్ని ఇవ్వడమే కాకుండా మంచి రుచిని కూడా ఇస్తాయి. పచ్చిమిర్చిలోని క్యాప్సైసిన్ అనే రసాయనం కారణంగా అది కారంగా ఉంటుంది. క్యాప్సైసిన్ దానికి మెరిసే ఆకుపచ్చ రంగు కూడా ఇస్తుంది. పచ్చిమిర్చి ప్రోటీన్లు, ఫైబర్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, కాపర్, జింక్, సోడియం, మాంగనీస్, విటమిన్ సి, బి1, బి2, బి3, బి6, బి5, విటమిన్ ఏ, ఫోలేట్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పచ్చిమిర్చి వల్ల ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి మిరపకాయలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. పచ్చిమిర్చిలో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినాల్స్, ప్రోయాంతో సైనిడిన్స్ వంటి రసాయనాలు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీరంలోని ఫ్రీ రాడికల్స్ డిఎన్ఏ దెబ్బతినడానికి, జన్యు నిర్మాణాన్ని మార్చడానికి, గుండె జబ్బులు, కొన్ని క్యాన్సర్లు వంటి దీర్ఘకాలిక వ్యాధులు ప్రమాదాన్ని పెంచుతాయి. పచ్చి మిరపకాయ మీ వంటల్లో చేర్చుకుంటే ఈ దీర్ఘకాలిక సమస్యల నుంచి మిమ్మల్ని రక్షిస్తుంది. పచ్చి మిరపకాయలలో పుష్కలంగా ఉండే క్యాప్సైసిన్ అనే రసాయనం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.క్యాప్సైసిన్ ఇన్సులిన్ స్రావాన్ని ప్రోత్సహిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఐరన్ లోపం కారణంగా రక్తహీనత తలెత్తుతుంది. పచ్చి మిరపకాయల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. పచ్చిమిర్చిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది ఐరన్ శోషణను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పచ్చిమిర్చి లోని బయోయాక్టివ్ సమ్మేళనాలు అధిక యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉంటాయి. పచ్చిమిర్చిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల అనేక వ్యాధులను కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌ల పెరుగుదల నిరోధిస్తుంది. పచ్చి మిర్చిలో విటమిన్ సి, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. విటమిన్ ఈ వృద్ధాప్య సంకేతాలును తగ్గిస్తుంది. పచ్చిమిర్చిలోని యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు చర్మానికి హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. ఇంకా పచ్చిమిర్చిలోని యాంటీ మైక్రోబయల్ గుణాలు చర్మాన్ని మొటిమలు, చర్మ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తాయి. పచ్చి మిర్చిలో ఉండే క్యాప్సైసిన్ అనే క్రియాశీల సమ్మేళనం జీవక్రియను పెంచుతుంది.

షా ఆరోపణలకు కౌంటర్

న్యూఢిల్లీ : పార్లమెంటు వర్షకాల సమావేశాల్లో ప్రతిపక్షాలకే కాదు.. మిత్ర పక్షాల సభ్యులకూ తగిన గౌరవం దక్కటం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆరోపణలు, కౌంటర్లు వచ్చినా వారి గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతున్నది. ఇందుకు రాజ్యసభలో చోటు చేసుకున్న ఒక ఘటనే నిదర్శనం. బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీయే)లో భాగస్వామి అయిన మిజో నేషనల్ ఫ్రంట్ ఎం.పీ కె వన్‌లాల్వేనా రాజ్యసభలో మాట్లాడుతూ.. మణిపూర్‌లోని గిరిజనులను మయన్మారీలు అని పిలవడం తప్పు అని నొక్కిచెప్పడానికి ప్రయత్నించారు. అయితే, వెంటనే ఆయన మైక్ కట్ అయింది. మణిపూర్‌లో జరిగిన హింసాకాండ నేపథ్యంలో మయన్మార్ నుంచి వలసలను ప్రస్తావిస్తూ కేంద్ర హౌం మంత్రి అమిత్ షా రెండు రోజుల క్రితం ఒక ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంపై మిజోరాం నుంచి ఏకైక రాజ్యసభ ఎం.పీ అయిన వన్‌లాల్వేనా స్పందించటం.. ఆ తర్వాత మైక్ కట్ కావటం గమనార్హం. గురువారం రాజ్యసభలో ప్రతిపక్షాలు మణిపూర్‌లో పరిస్థితిపై రూల్ 167 (ప్రజా ప్రయోజనాల అంశంపై చర్చ) కింద చర్చకు డిమాండ్ చేశాయి. అయితే, రాజ్యసభ చైర్‌పర్సన్ జగదీప్ ధన్‌ఖర్ మాత్రం కార్యకలాపాలను వాయిదా వేశారు. అలాగే, వన్‌లాల్వేనా ప్రసంగాన్ని రికార్డ్ చేయవద్దని ఆదేశించారు. ఇటు మిజో నేషనల్ ఫ్రంట్ ఎంపీకి ప్రతిపక్షాలు మద్దతు తెలిపాయి. మరికొందరు నినాదాలు చేస్తూ సభ వెల్‌లోకి వెళ్లారు.

పార్లమెంట్ వేదికపై ప్రసంగించిన శ్రీ నిత్యకు సన్మానం

కరీంనగర్ తెలుగు కే న్యూస్ నవంబర్ 5 6వ డివిజన్ బొమ్మకల్ – గుంటూరుపల్లి కార్పొరేటర్ ఘన సన్మానం జాతీయ స్థాయిలో పార్లమెంట్ వేదికపై యువ నాయకత్వంపై ప్రసంగించి ప్రతిభ చాటిన కరీంనగర్ 6వ డివిజన్ బొమ్మకల్–గుంటూరుపల్లికి చెందిన మాచర్ల మల్లేశం రమ్య దంపతుల కుమార్తె శ్రీనిత్యను 6 వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్ ఘనంగా సత్కరించారు. మెమెంటో అందించారు . ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థిని అయిన శ్రీనిత్య, మై భారత్ బృందం, కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో ప్రసంగించారు. తెలంగాణ నుంచి ఈ అవకాశం దక్కించుకున్న ఏకైక విద్యార్థినిగా శ్రీనిత్య నిలిచిందని, ఆరవ డివిజన్ బొమ్మకల్ పేరు దేశ వ్యాప్తంగా వినిపించేలా చేసిందని నేటితరం యువతి , యువకులకు ఆదర్శంగా నిలిచిందని కార్పొరేటర్ మేకల వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు,యువకులు,గాలిపెల్లి నారాయణ, ఆసిరి తిరుపతి,కాల్వ రాంచంద్రం,పెద్ది లక్ష్మణ్,మూతిక మల్లేశం, బ్రహ్మచారి, మ్యాకల శంకర్, శ్యామల శ్రీనివాస్, మౌటం రాజ్ కుమార్, తాత రాజ్ కుమార్, సంపత్ తదితరులు



పాల్గొన్నారు

భూముల రీ సర్వే ను పకడ్బందీగా,నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా నవంబర్ 5, 2026: తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్ లతో కలిసి సర్వేయర్లకు జి.ఎన్.ఎస్.ఎస్. రోవర్లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, సంబంధిత రైతులకు ముందుగా సమాచారం అందించి, ప్రతి రైతు రీ సర్వేలో హాజరయ్యే విధంగా టామ్ టామ్ ద్వారా తెలియజేయాలని తెలిపారు. రీ సర్వే ద్వారా భవిష్యత్తులో భూ సమస్యలు ఉండవని తెలిపారు. ప్రక్రియ నిర్వహణ కొరకు సర్వేలో వినియోగించే 12 రోవర్లను అందించడం జరిగిందని, వీటి ద్వారా ఖచ్చితమైన సర్వేను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయనైనది

తెలంగాణ ఉద్యమకారుడు

వేముల లక్ష్మణ్ గౌడ్'కుటుంబానికి

రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

జనగామ నియోజకవర్గం తెలుగు.కే.న్యూస్ (5నవంబర్) చేర్యాల:– తెలంగాణ ఉద్యమకారుడు, వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి అండగా నిలుస్తూ...””ఇందిరమ్మ ఇల్లు””, ఉద్యోగం, కల్పిస్తామని, హామీ.బచ్చన్నపేట మండలం, కొన్నె గ్రామానికి చెందిన దివంగత ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని ఈరోజు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ.... రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. దివంగత లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు, ఆయన భార్యకు ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల కోసం, తెలంగాణ ఉద్యమం కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమకారుల సేవలను మరువలేమని, వారి కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం మన బాధ్యత అని ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు పేర్కొన్నారు.ఉద్యమకారుల త్యాగాలను గుర్తిస్తూ, వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ””మానవతా దృక్పథం”” పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్, అద్దంకి దయాకర్ గారు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, చేర్యాల మండల అధ్యక్షులు మంజ మల్లేశం, టౌన్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, జనగామ నియోజకవర్గ, మండల పట్టణ గ్రామ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దివంగత తెలంగాణ ఉద్యమకారుడు

వేముల లక్ష్మణ్ గౌడ్'కుటుంబానికి

రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

జనగామ తెలుగు.కే.న్యూస్, (5నవంబర్) చేర్యాల:– చేర్యాల సబ్ డివిజన్ బత్తన్నపేట మండలం :–నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న , కొన్నే గ్రామానికి చెందిన, వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి అండగా నిలుస్తూ...””ఇందిరమ్మ ఇల్లు””, ఉద్యోగం, కల్పిస్తామని, హామీ.బచ్చన్నపేట మండలం, కొన్నె గ్రామానికి చెందిన దివంగత ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే శ్రీ ””కొమ్మూరి ప్రతాప్ రెడ్డి “” పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ.... రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. దివంగత లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు, ఆయన భార్యకు ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల కోసం, తెలంగాణ ఉద్యమం కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమకారుల సేవలను మరువలేమని, వారి కుటుంబాలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలవడం మన బాధ్యత అని ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారు పేర్కొన్నారు.ఉద్యమకారుల త్యాగాలను గుర్తిస్తూ, వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ””మానవతా దృక్పథం”” పై పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్, అద్దంకి దయాకర్ గారు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, చేర్యాల మండల అధ్యక్షులు మంజ మల్లేశం, టౌన్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, జనగామ నియోజకవర్గ, మండల పట్టణ గ్రామ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, అభిమానులు తదితరులు పాల్గొన్నారులి.

పత్తి రైతులకు 'కపాస్ క్రాంతి'తో అదనపు ఆదాయం

అధిక సాంద్రత సాగుతో

అధిక దిగుబడి అధిక ఆదాయం- ఏవో పూజ



హుస్నాబాద్ నవంబర్ 05 (తెలుగు కే 24 న్యూస్) ; కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'కపాస్ క్రాంతి' పథకం ద్వారా పత్తి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని హుస్నాబాద్ మండల వ్యవసాయ అధికారి పూజ అన్నారు గుంటూరుపల్లి గ్రామానికి చెందిన తిరుమల్ రెడ్డి ఇన్నారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నూజీవీడు సీడ్స్‌కు చెందిన అర్మిత పత్తి పంటపై రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా పూజ మాట్లాడుతూ గత వానాకాలంలో 'కపాస్ క్రాంతి' పథకంలో భాగంగా అర్మిత పత్తిని అధిక సాంద్రత పద్ధతిలో (హెచ్‌డీపీఎస్) సాగు చేసినట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా అధిక లాభాలు పొందడంతో పాటు పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఉద్ధృతిని తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.ఈ పద్ధతిలో సాగు చేయవలసినటువంటి స్వల్ప కాల పరిమితి అర్మిత బిజీ టు విత్తనాన్ని ఎన్నుకోవాలి దీనివలన తదుపరి రెండవ పంట సాగుకు కూడా అవకాశం లభిస్తుందన్నారు. మోపి క్వైట్ క్లోరైడ్ అయినటువంటి మందును విత్తనం నాటిన 45వరోజు, 60వ రోజు, 80 వ రోజు మూడుసార్లు కచ్చితంగా స్ప్రే చేయవలసిందిగా తెలిపారు, దీనివలన పూత కాయలు దగ్గర దగ్గర పెద్ద పెద్ద కాయలు,రావడం జరుగుతుంది, పత్తి తీత కూడా సులభం, అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన పత్తిలో నవంబర్ నెలలోనే సుమారు 90% శాతం పంట చేతికి వస్తుందని, మిగిలిన పంటను డిసెంబర్ నాటికి పూర్తిగా కోత కోసుకోవచ్చని తెలిపారు. ఈ పద్ధతి అవలంబించడం వలన కూలీల ఖర్చు కూడా తగ్గుతుందిరైతులందరూ ఈ సాగు విధానాన్ని అవలంబించి, తక్కువ సమయంలో పత్తి పంటను పూర్తి చేసుకుని తదుపరి పంట ద్వారా అదనపు ఆదాయం పొందాలని సూచించారుఈ కార్యక్రమంలో గ్రామ ఏఈఓ విజయ్ కుమార్ కంపెనీ ప్రతినిధులు టెరిటరీ సేల్స్ మేనేజర్ – నీల రాజు, ఎండీవో లెమన్ రెడ్డి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా

విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు రావాలి!

విద్యార్థులను మార్కుల యంత్రాలుగా కాకుండా,

నైపుణ్యం కలిగిన భవిష్యత్ పౌరులుగా తీర్చిదిద్దాలి

తీగల శ్రీనివాస్ రావు

ఉన్నత విద్యావేత్త సామాజిక విశ్లేషకులు



మంచిర్యాల జిల్లా నవంబర్ 5 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.విద్య అనేది ఒక వ్యక్తి జీవితాన్ని మార్చడమే కాకుండా సమాజ అభివృద్ధికి, దేశ పురోగతికి పునాది వేస్తుంది. ఏ దేశమైనా ప్రపంచ దేశాలతో పోటీపడి అభివృద్ధి సాధించాలంటే ఆ దేశ విద్యా వ్యవస్థ కాలానుగుణంగా మారుతూ ఉండాలి. కానీ నేటి పరిస్థితులను పరిశీలిస్తే ప్రపంచం సాంకేతికంగా ఎంతో ముందుకు వెళ్తున్నప్పటికీ మన విద్యా విధానంలో ఆశించిన స్థాయిలో మార్పులు కనిపించడం లేదు.ప్రస్తుతం విద్యార్థుల విద్యాభ్యాసం ఎక్కువగా పాఠ్యపుస్తకాలు, పరీక్షలు, మార్కులు, ర్యాంకుల చుట్టూనే తిరుగుతోంది. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించడం, వారి ఆసక్తులకు అనుగుణంగా ప్రోత్సహించడం, ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించడం వంటి అంశాలకు తగిన ప్రాధాన్యత లభించడం లేదు. ఫలితంగా మంచి మార్కులు సాధించినప్పటికీ చాలామంది విద్యార్థులు వాస్తవ జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రపంచం ప్రస్తుతం కృత్రిమ మేధస్సు (ూ×), రోబోటిక్స్, డిజిటల్ టెక్నాలజీ, ఆటోమేషన్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోంది. రాబోయే రోజుల్లో ఉద్యోగాల స్వరూపం, వ్యాపార విధానాలు, పరిశ్రమలు పూర్తిగా మారే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నేటి విద్యార్థులకు పాత పద్ధతుల్లోనే విద్యాబోధన కొనసాగించడం సరైన విధానం కాదు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించి, విద్యార్థులకు భవిష్యత్తులో అవసరమయ్యే నైపుణ్యాలను చిన్న వయస్సు నుంచే అందించాల్సిన అవసరం ఉంది.విద్యార్థులకు కేవలం కంప్యూటర్ పరిజ్ఞానం నేర్పించడం మాత్రమే కాకుండా సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలి, కొత్త ఆలోచనలను ఎలా ఆవిష్కరించాలి, సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే అంశాలపై అవగాహన కల్పించాలి. పాఠశాల స్థాయి నుంచే ప్రయోగాత్మక విద్య, పరిశోధన, సృజనాత్మకత, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా విద్యా విధానం ఉండాలి.ముఖ్యంగా ప్రస్తుత విద్యా వ్యవస్థలో పరీక్షల విధానాన్ని కూడా సమీక్షించాల్సిన అవసరం ఉంది.విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు కూడా కాలానుగుణంగా తమ బోధనా పద్ధతులను మార్చుకోవాలి. విద్యార్థులను ప్రశ్నించకుండా వినే వ్యక్తులుగా కాకుండా, ప్రశ్నించే, ఆలోచించే, పరిశోధించే వ్యక్తులుగా తీర్చిదిద్దాలి.మరో ముఖ్యమైన అంశం విద్యకు ఉపాధికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడం. డిగ్రీలు పూర్తిచేసిన తర్వాత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూసే పరిస్థితి మారాలి. పరిశ్రమలు, వ్యవసాయం, వైద్యం, ఐటీ, వ్యాపార రంగాలకు అవసరమైన నైపుణ్యాలను విద్యా దశలోనే అందించాలి. స్వయం ఉపాధి, స్టార్టప్‌లు, పారిశ్రామిక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే విధంగా విద్యా విధానం ఉండాలి.ప్రభుత్వాల బాధ్యత ఏమిటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని కేవలం ఒక శాఖగా కాకుండా దేశ భవిష్యత్తును నిర్మించే ప్రధాన రంగంగా పరిగణించాలి. విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. నూతన సాంకేతికతకు అనుగుణంగా పాఠ్యప్రణాళికలను ఎప్పటికప్పుడు నవీకరించాలి. విద్యావేత్తలు, పరిశ్రమల నిపుణులు, శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులతో చర్చించి భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన విద్యా సంస్కరణలు తీసుకురావాలి.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎల్ నినో

ప్రభావాల పై పత్రికా ప్రకటన, సమీక్ష..

ఎల్‌నినో ప్రభావాల నివారణ, జల సంరక్షణపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో సి ఎం సి పాల్గొనడం .. భూగర్భ జలాల పరిరక్షణ, ఎస్ టి పి శుద్ధి చేసిన నీటి పునర్వినియోగంపై ప్రత్యేక దృష్టి..



శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్.. ఎల్‌నినో ప్రభావాల నివారణ, జల సంరక్షణ అంశాలపై క్రెడయి హైదరాబాద్, నరేడు కో తెలంగాణ సంస్థలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు సహకారంతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సి ఎం సి) ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ వర్క్‌షాప్‌లో భూగర్భ జలాల సంరక్షణతో పాటు, ఎత్తైన భవనాలు (హై రైజ్ బిల్డింగ్స్) మరియు నిర్మాణ ప్రాజెక్టుల్లో తాగునీటికి అవసరం లేని ఇతర అవసరాల కోసం మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్ టి పి) ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించడంపై ప్రధానంగా చర్చించారు.ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల వల్ల జల వనరులపై కలిగే సంభావ్య ప్రభావాలను అర్థం చేసుకోవడం, భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు నివారణ చర్యలను గుర్తించడం, సమర్థవంతమైన నీటి నిర్వహణ మరియు సంరక్షణ పద్ధతులను అమలు చేయడంపై చర్చలు జరిగాయి.ముఖ్యంగా ఎత్తైన నివాస, వాణిజ్య భవనాలు మరియు నిర్మాణ కార్యకలాపాల్లో తాగునీటికి అవసరం లేని భారీ స్థాయి అవసరాల కోసం శుద్ధి చేసిన మురుగునీటిని వినియోగించడాన్ని ప్రోత్సహించాలని వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతినిధులుఅభిప్రాయపడ్డారు. దీనివల్ల మంచినీరు మరియు భూగర్భ జలాలపై ఆధారపడటాన్ని గణనీయంగాతగ్గించవచ్చని పేర్కొన్నారు.సుస్థిరమైన నీటి వినియోగ పద్ధతులను ప్రోత్సహించడం, జల భద్రతను బలోపేతం చేయడం, భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మున్సిపల్ అధికారులు, జల సరఫరా సంస్థలు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు మరియు ఇతర భాగస్వామ్య సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ వర్క్‌షాప్ స్పష్టం చేసింది.బాధ్యతాయుతమైన నీటి వినియోగం, భూగర్భ జలాల పరిరక్షణ మరియు శుద్ధి చేసిన మురుగునీటి గరిష్ట పునర్వినియోగం ద్వారా సుస్థిర పట్టణ అభివృద్ధి, దీర్ఘకాలిక జల భద్రత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సి ఎం సి పునరుద్ఘాటించింది.

బియ్యం ధరల నియంత్రణ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా నవంబర్ 5, 2026: తెలుగు కె న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య.ప్రజా శ్రేయస్సులో భాగంగా ప్రభుత్వం బియ్యం ధరల నియంత్రణ చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో సమత రైస్ డిపో వారు ఏర్పాటు చేసిన బియ్యం అమ్మకాల అవుట్ లెట్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల తహసిల్దార్ వనజ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన గరిష్ట ధరలకు మించి అమ్మకాలు జరుపకూడదని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు, ట్రేడర్లు అందరూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ నిర్ణీత ధరకే విక్రయాలు జరిగేలా రెవెన్యూ, పౌర సరఫరాల శాఖల అధికారులతో ఆకస్మిక తనిఖీల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు, ట్రేడర్లు సహకరించాలని తెలిపారు. 26 కిలోల బరువుతో కూడిన ప్రీమియం క్వాలిటీ బి.పి.టి. న్యూ రైస్ బ్యాగ్ ను 1 వేయి 352 రూపాయలు, స్టీమ్ రైస్ ను 1 వేయి 482 రూపాయలు, పాత బియ్యం 1 వేయి 638, హెచ్.ఎం.టి. పాత రకం బియ్యం బస్తా 1 వేయి 950 రూపాయలు, జై శ్రీరామ్ పాత బియ్యం 1 వేయి 976 రూపాయల చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపుతామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారిచే జారీ చేయడమైనది

ప్రజా పద్దుల కమిటీల చైర్మన్ ల సమావేశం

లో పాల్గొన్న పి ఎ సి చైర్మన్ గాంధీ..



శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్.. కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం లో తేదీ కమిటీ 3.11.26 నుండి 4.11 26 వరకు జరిగిన భారత పార్లమెంట్, రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల శాసన సభల ప్రజా పద్దుల కమిటీల చైర్మన్ల సమావేశంలో కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వి.డి.సతీష్ , ఎమ్మెల్సీ భానుప్రసాద్, ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ , శాసన మండలి పరిషత్ కార్యదర్శి డాక్టర్.వి.నర్సింహా చార్యులు , శాసన సభ కార్యదర్శి రెండ్ల తిరుపతి , అడిషనల్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి , జాయింట్ సెక్రటరీ సుధాకర్ లతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర పి ఎ సి చైర్మన్ ఆరెక పూడిగాంధీ

సామాజిక పరివర్తకులు

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు...



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నవంబర్ 5 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. ఆసిఫాబాద్ జిల్లా కో ఇంచార్జీ జంగాపెల్లి రాజేష్ మాదిగ గారి అధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఎంట ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జీ చిప్పకుర్తి సతీష్ మాదిగ, ఎతీజూం సీనియర్ నాయకులు పిట్టల సత్యనారాయణ మాదిగ గారు పాల్గొన్నారు కాగజనగర్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మాదిగ విద్యార్థులతో సమావేశం నిర్వహించడం జరిగింది, సమావేశం అనంతరం నూతన ఎంట కమిటీ ఎన్నుకోవడం జరిగింది